



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 4 జూలై 2025 5 పేజీలు



# బెల్ట్ షాప్ కేరాఫ్ విలేజ్

- గ్రామాల్లో బెల్ట్ షాప్ లు అన్ లిమిటెడ్
- పల్లెల్లో పదుల సంఖ్యలో బెల్ట్ షాప్‌లు, అధిక ధరలతో మద్యం విక్రయాలు..
- దాబాల పేరుతో మద్యం విక్రయాలు, సిట్టింగ్‌లు పెట్టినా పట్టించుకోని అధికారులు
- ఒక్కో గ్రామంలో డజన్ మించిపోతున్న బెల్ట్‌షాప్‌లు, యదేచ్ఛగా గుడుంబా విక్రయాలు..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు అంటారు. కానీ ఆ పల్లెల్లో నిషా నషాణానికి అంటుంది. నిరంతరం నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ మాముళ్ల మత్తుతో పడకేసింది,దీంతో పల్లెలు మద్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారాయి. వాడ వాడలో ఓ బెల్ట్ షాప్ లు, గుడుంబా షాప్‌లతో వారి వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా మారింది....2లో





## టైక్వాండోలో జాతీయ పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

టైక్వాండో ఫెడరేషన్ అఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత నెల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఓపెన్ నేషనల్స్ ఛాంపియన్షిప్‌లో జిల్లాకు మెడల్స్ సాధించిన ఆమెచూర్ టైక్వాండో అసోసియేషన్ కి చెందిన 38 క్రీడాకాలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మెడల్స్ సత్కారించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయిలో 24 గోల్డ్ మెడల్స్, 11 సిల్వర్ మెడల్స్, 3 బ్రౌన్స్ మెడల్స్ సాధించడం ఇందూర్ జిల్లాకే గర్వకారణం అన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఇందూర్ క్రీడాకారులు తెలంగాణలో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. క్రీడాకారులు క్రీడాలతో పాటు విద్యలో కూడా ఉత్తీర్ణత సాధించాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అవరోదించ గలుగుతారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించేల వారికీ అండగా ఉంటానని త్వరలో మన జిల్లాలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించే (మిగతా 2లో)

## గ్రామల్లో పడకేసిన పారిశుద్ధ్యం...

### - ప్రజారోగ్యంపై అధికారుల నిర్లక్ష్య వైఖరి

**సూర్య బోధన్ రూరల్**

వర్షాకాలం వచ్చిందంటే చాలు.. సీజనల్ వ్యాధులు ప్రజలపై పడగ విప్పుతాయి. అతిసారం, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అయినప్పటికీ బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో ప్రజారోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యంగా పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారు.



2లో





# బెల్ట్ షాప్ కేరాఫ్ విలేజ్..... గ్రామాల్లో బెల్ట్ షాప్ లు అన్ లిమిటెడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**
కామారెడ్డి నియోజకవర్గంలోని పల్లెల్లో బెల్ట్ షాప్ లు కిరాణా షాప్‌ల్లా వెలుస్తున్నాయి, అరికట్టాల్సిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారు,వెరసి అమ్మకాలకు అంతులేకుండా పోతుంది.ధరలకు నియంత్రణ లేకుండా పోతుంది.ప్రతి పల్లెలో కనీషం ఐదు బెల్ట్ షాప్ లు నిర్వహిస్తున్నారు.ఒక్కో గ్రామంలో పదిహేనుకు పైగా బెల్ట్ షాప్ లు నిర్వహించినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు...

**- వైన్స్ నుండి బెల్ట్ షాప్‌కు ఆకాశంటుతున్న ధరలు**

సాధారణంగా వెడ్స్ షాప్ ల వద్దనుండి కస్టమర్ నేరుగా మద్యం కొనుగోలు చెయ్యవచ్చు,వాటి ధర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం విక్రయిసారు,కానీ పల్లెల్లో ఉండే కొందరు బెల్ట్ షాప్ లను నిర్వహిస్తు అధిక ధరలతో విక్రయిస్తున్నారు,కింగ్ ఫిషర్ లైట్ బీర్ 180 రూపాలు ఉంటే దానిని గ్రామాల్లోని బెల్ట్ షాప్‌లవాళ్లు 190, 200 రూపాలకు అమ్ముతారు,అదే స్ట్రాంగ్ బీర్ అయితే 190 వైన్స్ షాప్‌లో విక్రయిస్తే 200 నుండి 230 రూపాల వరకు బెల్ట్ షాప్‌లో విక్రయిస్తున్నారు,విస్కి,రమ్,ఇలా ఏదేని మద్యం పై ముప్పై రూపాలనుండి నలుబై రూపాల వరకు గుంజుతున్నారు. పట్టణాల్లో ఉండే వైన్ షాప్ వద్దకు వెళ్లేందుకు కాస్త దూరం ఉండడం వల్ల అధిక మొత్తంలో బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు..

**- ఫర్మిషన్ లేదు....కానీ బెల్ట్ షాప్, సిట్టింగ్**

వాస్తవానికి దాబాలు నిర్వహించినప్పుడు కేవలం తినడానికి మాత్రమే తినాల్సిన వస్తువులను తయారు చేసి ఇవ్వాలి, అలాకాకుండా డాబాలు పెట్టి అందులో మధ్య విక్రయిస్తూనే ఆ పక్కన సిట్టింగ్ పెడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, జాతీయ రహదారిలో ఇంకా పలు గ్రామాల్లో ఇలాగే దాబాల పేరుతో సిట్టింగులు పెట్టి దర్జాగా నిర్వ హిస్తున్నారు. ఇలా ఎలాంటి పర్మిషన్ లేకుండా దాబాల్లో సిట్టింగ్లు పెట్టడం వల్ల పలుమార్లు గొడవలు కూడా దారితీసింది, అయినా సంబంధిత అధికారులు మాత్రం స్పందించకపోవడం కోసమెరుపు..

**- మత్తులో కుటుంబ కలహాలు, నిత్యం గొడవలు**

నియోజకవర్గంలోని గ్రామాల్లో పచ్చని ఇళ్లల్లో ఓవైపు మద్యం, మరోవైపు గుడుంబా చిచ్చు పెడుతుంది, విచ్చలవిడిగా మద్యం మరోవైపు గుడుంబా దొరక డంతో మద్యం ప్రియులు గుడుంబా సేవించేవారు రోజురోజుకు పెరుగుతున్నారు, చిన్న చిన్న పండ గల నుండి ప్రతి దానికి మద్యాన్ని సేవిస్తున్నారు, మద్యం మత్తులో పిల్లల్లో చిన్న చిన్న గొడవలు పెద్ద గొడవలుగా మారి పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి. ఇప్పటికైనా గ్రామాల్లో బెల్ట్ షాపులు మరోవైపు గుడుంబా సెంటర్లను మూసివేయాలని ప్రజలుకోరుతున్నారు.

# పెగడపల్లి గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం...





**సూర్య బోధన్ రూరల్**

## గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక మురికి నీరు

బోధన్ - సాతాపూర్ రహదారిపై వచ్చి చేరుతుంది. ఆ మురికి నీరు నుండే వాహనాలు ప్రజలు నడుస్తున్నారు. సాతాపూర్ రోడ్డు వైపు మరియు చిన్న మావంది రోడ్డుకు పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుంది.ప్రభుత్వం వర్షాకాలంలో ప్రబలే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించినప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పెగడపల్లి పారిశుద్ధ్య లోపంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా మరియు మండల ఉన్నతాధికారులు స్పందిస్తారా లేదా వేచి చూడాలి.



## టైక్వాండోలో జాతీయ పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే

***(మొదటి పేజి తరువాయి)***

క్రీడాకారులను తయారు చేసి ఇందూర్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న టైక్వాండో మాస్టార్ ను మనోజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని పేల్లి ప్రాథమిక పాఠశాలకు ఎలాంటి ఇబ్బంది లేదు

**- యంఈ ఓ లింగాపురం రాజులు.**

**సూర్యఎల్లారెడ్డి**

దేవునిపల్లి ప్రాథమిక పాఠశాల కి సంబంధించిన విద్యార్థులు 8 మంది అంగన్వాడి విద్యార్థులు7 గురు వున్నట్లు దేవునిపల్లి గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాల భవనాలు ఉండగా ఒక ప్రాథమిక పాఠశాల భవనం బాగానే ఉందనీ దాంట్లో ప్రాథమిక పాఠశాల ,అంగన్వాడి కొనసాగిస్తామని విద్యాధికారి లింగాపురం రాజులు గురువారం తెలిపారు, ఆయన మాట్లాడుతూ ఇంకో భవనం శిథిలవస్థలో ఉందనీ కావున ఆభవనాన్ని ఉపయోగించడం లేదని ఉన్నతాధికారుల ఆదేశానుసారం డిస్మెంటల్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి లింగాపురం రాజులు తెలిపారు.

## మున్సిపాలిటీ కార్యాలయం లో క్లోరినేషన్ కిట్లతో అవగాహన

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ మహేష్, ఆధ్వర్యంలో ఏ ఈ వినోద్ కుమార్ గురువారం మున్సిపల్ సిబ్బందికి తాగునీటి ట్యాంకులను ఎలా శుభ్రం చేయాలి, తాగునీటిని క్లోరినేషన్ ఎలా చేయాలి అనే దానిపై అవగాహన కల్పించారు, తాగు నీటిని శుభ్రం చేసే విధానాన్నిశిక్షణ ఇచ్చారు, పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం లో నీటి నీ ట్యాంక్ లో నుండి బాటిల్ లో తీసుకొని బ్లిచింగ్ పౌడర్ దాంట్లో వేసి పరీక్ష కిట్టు ద్వారా పరీక్ష చేసి శుభ్రం చేసి చూపించారు నూతన పరీక్ష కిట్టు లను మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలి.అని అన్నారు పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం కలుషిత నీరుతాగితే ప్రాణాంతక వ్యాధులు సోకుతాయని. కలుషిత నీరు తాగితే వాంతులు, విరేచనాలు,, కడుపులో నులి పురుగులు, టైఫాయిడ్ జ్వరం వంటి వ్యాధులు వస్తాయి. క్లోరినేషన్ చేసిన నీటినే అందించాలని ఆయన అన్నారు వర్షాకాలంలో పైపులైన్ల లీకేజీల వల్ల నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. కాచి, చల్లార్చి తెల్లగుడ్డపై వడబోసిన నీటిని తాగడం మంచిది అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు



## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో గంగాధర్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదుల్లో విద్యార్థులతో పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను శుభ్రంగా ఉంచేలా చూడాలని ప్రధానోపాధ్యాయులు హనుమంతుకు సూచించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ఎంతమంది హాజరయ్యారు అని ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరవ్వాలని ఆయన అన్నారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, హెల్త్ సూపర్వైజర్ సాయిలు, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, లు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చెయ్యొద్దు

**- ఎంపీవో మలహరి**

**సూర్యలింగంపేట్**



పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఎంపీవో మలహరి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని కొయ్య గుండు తండా,ఒంటరిపల్లి గ్రామాలను సందర్శించారు. ఒంటరిపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు,ఇందిరమ్మ ఇండ్లను,కొయ్య గుండు తాండలో ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లను త్వరతిగతిన పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ లబ్ధిదారులకు తెలిపారు.ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతు వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున ఇంటి పరిసరాలు చుట్టూ శుభ్రంగా ఉంచుకునేల తల్లి,దండ్రులకు చెప్పాలని వారికి సూచించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు అంజి బాబు,శ్రీనివాస్, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్,ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల సహకార సంఘం,ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారిని పద్మ గురువారం ఆకస్మికంగా తనికి చేశారు.ఈ సందర్భంగా యూరియా సేల్స్ ను తనిఖీ చేసి,రైతులకు అవసరమైన మేరకు యూరియా ఇవ్వాలని ఎక్కువ బస్తాలు ఇవ్వవద్దని అన్నారు.రైతులు కూడా ఎక్కువ మోతాదులో యూరియా వాడవద్దని చీడపీడలు ఆరిస్తాయని చెప్పారు.ఒక్కో ఎకరాకు 2 1/2 బ్యాగులు వాడాలని అన్నారు.మండలంలో యూరియా అందుబాటులో ఉందని రైతులు అపోహలను నమ్మవద్దని తెలిపారు.

## ఇద్దరు కూతుర్లను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**సూర్య బాల్కొండ /ముప్కాల్:**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడిగా భోదిస్తున్న రామగిరి బాలాగంగాధర్ తన ఇద్దరు కూతుర్లను ప్రైవేట్ పాఠశాల నుండి నేడు తను బోదిస్తున్న ప్రభుత్వ పాఠశాల ZPHSముప్కాల్ ఊలో చిన్న కూతురు అఖిల 7వ తరగతి లో పెద్ద కూతురు వర్షిణి 9వ తరగతి లో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభిందించడం జరిగింది.

సూర్య
www.suryaa.com



# ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు వసూలు చేస్తే నిషేధించాలి

**-ఫీజు బకాయిలు ఇవ్వకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను నిషేధించాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భయపడుతుందని, ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీకి రాష్ట్ర ప్రభుత్వం ,విద్యాశాఖ వత్తాసు పలుకుతు న్నా యని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠ శాలలంటూ గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాడని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయిం బర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయ కపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు ప్రభుత్వంకి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తారని, ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారని, ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు స్థానిక కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కన్వీనర్ పసుల శివ ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘు రాం నాయక్ హాజరై నారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి అక్షరాలతో లక్షల రూపా యల వ్యాపారం చేస్తున్నారని ,ప్రభుత్వం అధిక ఫీజులను నియంత్రించకుండా ప్రైవేట్ విద్యాసం స్థలకు వత్తాసుగా వ్యవహరిస్తుందని, అధిక ఫీజు లు వసూలు చేస్తే సీజ్ చేయాలని ఆ దమ్ము ధైర్యం విద్యాశాఖ అధికారులకు లేదని, రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఒక్క రూపా యి ఎక్కువ ఫీజు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థను నిషేధి ంచాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని విద్యార్థుల కు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగంపై సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యారంగం గాడి తప్పిందని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ గురుకులాలకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు బిల్లులు చెల్లించక అందులో చదివే విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితి ఉందని, పాఠశాల కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గురుకులాలు మోడల్ స్కూల్లో, కేజీబీవీ లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వం సీఎం నిత్యం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అద్భుతంగా నిర్మించాలని, వందల కోట్ల నిధులు ఇస్తున్నామని అంటున్నారు. తప్ప ప్రస్తుతం ఉన్న గురుకులాలు, మోడల్ స్కూల్స్ ,కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనపై నిధుల కేటాయింపు పై దృష్టి సాధించడం లేదని, రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల,కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలని, ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో ఆ విద్యాసంస్థల ముందు ధర్నాలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిల విడుదల పై ఇచ్చిన మాట తప్పుతున్నారని, ప్రభుత్వానికి గాలి మోటార్లలో తిరగడానికి డబ్బులు ఉంటాయి తప్ప విద్యార్థులు చదువులకు ఇవ్వడానికి డబ్బులు లేవా అని, విద్యార్థులకు ఓట్లు లేకపోతే వారి తల్లిదండ్రులకు ఉన్నాయని వారు అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకున్నారని వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని , అన్ని రకాల బకాయిలను విడుదల చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్న నేపథ్యంలో అన్ని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇంజనీరింగ్ కళాశాలల్లో బి కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముతున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశములో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోతు రఘురాం నాయక్, నాయకులు సంపత్,వంశీ సుమన్, గణేష్ , విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలంగాణ కానిస్టేబుల్ కి అంతర్జాతీయ మెడల్

**- కామారెడ్డి పోలీసు లకు గర్వకారణం! జిల్లా ఎస్పీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకు చెందిన కానిస్టేబుల్ మొహమ్మద్ బాబా, ప్రస్తుతం IGP స్పోర్ట్స్, హైదరాబాద్లో అటాచ్డ్గా విధులు నిర్వహిస్తున్నారు. గత నెల జూన్ 27 నుంచి ఈనెల 06.07.2025 వరకు అగ్రరాజ్యం అమెరికా, బర్మింగ్హామ్ నగరంలో నిర్వహిస్తున్న వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ - 2025లో పాల్గొన్నారు.షాట్పుట్ - ట్రాక్ అండ్ ఫీల్డ్ (35o వయో వర్గం) లో మన రాష్ట్రం నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన, బ్రాంజ్ మెడల్ సాధించి దేశానికి, రాష్ట్రానికి, మన జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మహమ్మద్ బాబా ఈ పోటీలలో జిల్లాకే కాకుండా రాష్ట్రానికే కాకుండా ఈ దేశానికే గర్వ కారణంగా నిలిచాడని ఆయన కొనియాడారు. ఇది కామారెడ్డి జిల్లా పోలీస్కు దక్కిన గౌరవం అంతేకాకుండా ప్రతిభావంతులకు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అవకాశాలు వచ్చిన విడ్చుకోకుండా పట్టదల తొ విజయం వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా జిల్లా పోలీసులకు అభినందనలు తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరపున కానిస్టేబుల్ మొహమ్మద్ బాబా కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టణంలో హైవే పనులు ప్రారంభం

**సూర్య -బాన్సువాడ రూరల్**




బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మెదక్ - బాసర హైవే పనుల పనులు గురువారం ప్రారంభ మయ్యాయి. ఆగ్రో ఇండ స్ట్రీస్ చైర్మన్ కాసుల బాల రాజు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జంగంగంగాధర్ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచా రం శ్రీనివాసరెడ్డి సూచన మేరకు పట్టణంలో నిర్మించే డ్రైనేజ్, ఫుట్ పాత్ నమూనాను నిర్మించాలని హైవే అధికారులకు సూచించడంతో గురువారం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల రాజు మాట్లాడుతూ, కాంప్లెక్స్ ముందు డ్రైనేజ్ పూడిక తీసి అడుగు ఎత్తు పెంచాలని, త్వరిత గతిన ఫుట్ పాత్ ను నిర్మించి వాడకంలోకి తీసుకురావా లని అధికారులకు సూచించారు. స్తానికులు డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు. పట్టణంలోని ప్రధాన రహదారి కి ఇరువైపుల కొత్త ఫుట్ పాత్ లను నిర్మించేల చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ఎజాజ్, ఖలేక్, హైవే ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి విద్యార్థి వసతి గృహం ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

**- పద్మశాలి హాస్టల్ ఎన్నికల పోరాట కమిటీ ప్రతినిధుల డిమాండ్**

**సూర్య ఇందూర్**



పద్మశాలి విద్యార్థి వసతి గృహం కార్యవర్గం కాల పరిమితి పూర్తయి 8 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు ఎన్నికలు నిర్వహించ పోవడం శోచనీయమని హాస్టల్ ఎన్నికల పోరాట కమిటీ ప్రతినిధులు భీమర్తి రవి, బొట్టు వెంకటేష్, కొండి రమేష్, సిలివేరి గణేష్, కోట నాగేష్ అన్నారు. పద్మశాలి విద్యార్థి వసతి గృహం ఎన్నికల ప్రక్రియను వారం రోజుల్లో ప్రారంభించాలని కోరుతూ ఎన్నికల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పద్మశాలి పుర ప్రముఖులు, హాస్టల్ సభ్యులు వసతి గృహ అధ్యక్షులైన రచ్చ మురళి గారికి మేమోరాండం ఇవ్వడం జరిగింది. వారి తోపాటు నగర సంగం ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్ గారికి వినతిపత్రం ప్రతిని అందజేశాము.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థి వసతి గృహం కార్యవర్గం కాలపరిమితి పూర్తయి నేటికీ ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో పలుమార్లు జనరల్ బాడీ సమావేశాలలో ఎన్నికలు నిర్వహిస్తామని అధ్యక్షులు రచ్చ మురళి ప్రకటించి మాట తప్పరని ఇకనైనా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 26 జనవరి 2025లో జరిపిన జనరల్ బాడీ సమావేశంలో ఎన్నికలు 13 ఏప్రిల్ 2025న జరపాలని ఏకగ్రీవంగా నిర్ణయించినప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. నగర సంగం ఎన్నికలు పూర్తయి రెండు నెలలు గడుస్తున్న ఎన్నికల ప్రక్రియ ప్రారంభించకపోవడం శోచనీయమని తెలిపారు. దీని మూలంగా పద్మశాలి వసతి గృహ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయి కలహీనంగా మారిందని చెప్పారు. వేలాది మంది విద్యార్థులకు ఉపయోగపడాల్సిన వసతి గృహం నిరుపయోగంగా మారిపోయిందని దీనికి గత పాలకవర్గమే బాధ్యత వయించాలని విమర్శించారు. ఇకనైనా అధ్యక్షులు రచ్చ మురళి గారు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా నాయకులు ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలిపల్లి రవీందర్, గోంట్యాల రమేష్, పెంటి బాలరాజ్, కారంపూడి వెంకటి, సురకుట్లవిజయ్, అంకం రాజేందర్, కోడూరు నాగరాజు, ఎర్రగుంట లక్ష్మణ్, సిరిగాధ మనోహర్, తలకొక్కుల సతీష్, భోగ మురళి, బొడ్డు గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాళాలు

**సూర్య-బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గురువారం రెవెన్యూ అధికారులు తాళాలు వేశారు. గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఇళ్లలో ఉంటున్న ఆరుగురు లబ్ధిదారుల ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అతికించారు. దీంతో లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. తామంతా ఇళ్లలో ఉంటున్నామని అధికారు లకు వివరించిన, వినిపిం చుకోకుండా తాళాలు వేసి జప్తు చేసుకోవడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. అధికారులు ఇళ్లకు తాళాలు వేయడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇళ్లను ఇచ్చి మళ్లీ లాక్కోవడం ఇంతవరకు సమంజస మని కన్నీరు పెట్టుకున్నారు.బీజేపీ నాయకుల పరామర్శవిషయం తెలుసు కున్న బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ, గంగారెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. పేదలకు కేటాయిం చిన ఇళ్లను అధికారులు మళ్లీ లాక్కోవడం హేయమైన చర్యగా అభివర్ణిం చారు. తక్షణమే అధికారులు లబ్ధిదారుల ఇళ్లను అప్పగించాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ మెకానిక్ డే

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేడు ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా మన కామారెడ్డి పట్టణంలో కామారెడ్డి (జిల్లా) టూ విలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్స్ అందరు పాల్గొని మెకానిక్ జెండా ఆవిష్కరణ మరియు కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మె కానిక్స్ లా ఐక్యత కోసం పాటుపడ తనని అందరిలో అన్ని రకాల సౌకర్యా లు కల్పిస్తానని అన్నారు. అలాగే పట్టణ కార్యదర్శి రాజు మాట్లాడుతూ మెకానిక్స్ అంటే ప్రాణం లేని మోటర్ సైకిల్స్ ని ప్రాణం పోసే డాక్టర్ మేము అని అన్నారు. ఈ సందర్భంగా మెకానిక్స్ అందరు జై మెకానిక్ మెకానిక్స్ ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రావు మాచారెడ్డి శ్రీనివాస్,ధనరాజ్, విష్ణు, విజయ్, సంజీవ్, నిజామాబాద్ రాజన్న, రాజేష్, విజయ్,డిచిపల్లి శ్రీనివాస్, ఇందల్వాయి మనోజ్ ఇంకా జిల్లాలోని పలువురు మెకానిక్స్ పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి విరాళాల అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన తక్కల్ల బాపురెడ్డి 21 వేల రూపాయలు, నాగర్తి సాయి రెడ్డి 11 వేల ఒక వంద రూపాయలు, పెద్దోళ్ల రమేష్ రెడ్డి 11 వేల ఒక వంద 16 రూపాయల నగదును గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లోని అయోధ్య రామ మందిర స్ఫూర్తితో గ్రామంలో రామ మందిరాన్ని అన్ని హంగులతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులతో ఆలయాన్ని నిర్మించడం జరుగుతుందని, గ్రామంలో నిర్మించనున్న శ్రీరాముని ఆలయ నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున సహకరించి శ్రీరాముని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, తక్కల్ల బాపురెడ్డి ఉన్నారు.

# ఆర్థికంగా లేని కుటుంబాలకు - జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ చేయుత

## - ఇందిరమ్మ ఇళ్లకు ఆర్థిక సహాయం

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలంలోని కాంజర్ లో 60గజాల ఇంటి స్థలం ఉన్న ఓ కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా సంతోషించారు. మొదట ఇంటిని ప్రారరంభించలేని పరిస్థితి వాళ్ళది. ఇలాంటి వారికి జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ చేయుత నిస్తుంది. నిర్మించుకోవటానికి ఆర్థిక సహాయం చేస్తుంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 13,642 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరయ్యాయి. ఇందులో చాలా మంది నిర్మాణాలకు దూరంగా ఉంటున్నారు. పథకం కింద వచ్చే ఆర్థిక సహాయం రూ. 5లక్షలు దశల వారీగా ప్రభుత్వం చెల్లించనుంది. ఇంటి యజమానులే మొదట తమ సొంత డబ్బులతో నిర్మాణం ప్రారంభించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా సరిగా లేని కుటుంబాలు చాలా మంది నిర్మాణానికి దూరంగా ఉంటు



న్నాయి. ఇలా అయితే ప్రభుత్వం లక్ష్యం నీరు గారుతుందని అధికారులు భావించారు స్వయం సహాయక సంఘం ద్వారా రుణం ఇచ్చేలా ఏర్పాటు చేసారు. రూ. 14.89 కోట్ల రుణం ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరైనా లబ్దిదారు గ్రామాల్లో స్వయం సహాయక సంఘం సభ్యులై ఉండి. ఇది వరకు బ్యాంకు లింకేజి రుణం తీసుకోని తిరిగి సక్రమంగా తిరిగి చెల్లించాలి. ఇలాంటి వారికి బ్యాంక్ ద్వారా హౌజింగ్ రుణం కింద 50వేల నుంచి రూ. 2.50లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు.తీసుకున్న రుణం ద్వారా నిర్మాణం ప్రారంభించుకోవచ్చు. ఇలా జిల్లా వ్యాప్తంగా 1,382మందికి రూ. 14.89 కోట్ల ఆర్థిక సహాయాన్ని గ్రామీణభివృద్ధి సంస్థ వారు అందించారు. నగరం, పట్టణ ప్రాంతాల్లో మోప్మా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు.


**మహిళలకు తోడ్పాటు అందిస్తున్నాం :-**

గ్రామాల్లో మహిళలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నాం. ఇందిరమ్మ పతకం కింద ఇళ్ళు మంజురైనా వారు నిర్మాణం చేసుకోలేకపోతు న్నారని గ్రహించి బ్యాంకు ద్వారా రుణాన్ని అందించాలని నిర్ణయం తీసుకున్నాం స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు ఉంటేనే అర్యులని డీఆర్డీవో అధికారి సాయగౌడ్ తెలిపారు.

# తిప్పాపూర్ గ్రామస్తుల సంచలన నిర్ణయం

## - కేజ్ విల్ ట్రాక్టర్లతో రోడ్డుపైకి వస్తే జరిమానా

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజల నిధులతో బీటీ రోడ్లు వేస్తే కేజీ విల్ ట్రాక్టర్లతో ప్రతి సంవత్సరం రోడ్లు ధ్వంసమై కోట్ల రూపాయలు నష్టం జరగడమే కాకుండా, రోడ్లపై గుంతలు పడి రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరుగుతుందని, కేజ్ వీల్ ట్రాక్టర్లను రోడ్లపై తిరగనివ్వద్దని గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసి ఇకనుండి గ్రామంలో రోడ్లపై కేజ్ విల్ ట్రాక్టర్లు తిరిగితే 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని తీర్మానించారు. దీనికి ప్రతి ఒక్కరూ ఆమోదం తెలపడంతో ఇకనుండి జరిమానా అమల్లోకి వస్తుందని, ఎవరైనా అక్రమంగా కేజీ విల్ తో ట్రాక్టర్లు నడిపితే చెప్పినవారికి 2 వేల బహుమతి అందించడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ధిరాములు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, ధర్మయ్య, అఖిలపక్ష నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు రైన్ కోట్స్ పంపిణీ



**సూర్య -బాన్సువాడ రూరల్**

వర్షాకాలంలో మున్సిపల్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ పలువురు కార్మికులకు రైన్ కోట్స్ పంపిణీ చేశారు. గురువారం పలువురుమున్సిపల్ కార్మికులకు రైన్ కోట్స్ అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో టీచర్స్ కాలనీ వాసులు స్టీఫెన్, రాహుఫ్, దాచ రమేష్, ముస్తఫా, యూనిస్, సోయాబ్, నంద్యాల శ్రీను, దేవదాస్, కాలేక్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**సూర్య,భీమ్‌గల్:**



భీమ్‌గల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లకు ఎస్సై సందీప్ కౌన్సిలింగ్ ఇచ్చారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ఇంక ఇతర విషయాలలో ఎక్కడా తల దూర్చవద్దని, గొడవల జోలికి వెళ్లవద్దని, విధిగా పిలవగానే పీఎస్ లో హాజరు కావాలని హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్ "ఎస్ టు లైఫ్ "స్టిక్కర్లను ఆవిష్కరించిన మల్లారెడ్డి

**సూర్య ఇందూర్**




మత్తుపదార్థాల గురించి ప్రజ లకు అవగాహన కల్పించేందు కు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో రూపొందించి న బ్యానర్ తో పాటు , " సే నో టు డ్రగ్స్ – ఎస్ టు లైఫ్ " స్టిక్కర్లను జిల్లా ప్రోహిబిషన్ & ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ప్రజలెవరూ మత్తుకు బానిస కాకుండా లయన్స్ ఇంటర్నేషనల్ చేపడుతున్న సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.తమ శాఖ ద్వారా లయన్స్ చేపడుతున్న మత్తుపదార్థాల వ్యతిరేక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మల్లారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల చైర్మన్ జిల్కర విజయానంద్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యద ర్శులు అబ్బాయి లింబాద్రి, పి.రాఘవేందర్, సహాయ కార్యదర్శిజమాల్పూర్ రాజశేఖర్, రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం



**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 2వ తేదీ నిర్వహించినటువంటి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో భాగంగా గెలుపొందిన అథ్లెట్స్ కు నేడు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నాగారంలోని రాజారామ్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది అని ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి వై ఎస్ ఓ పవన్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డివైఎస్ఓగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం ఆటలకు అమ్మ వంటి అథ్లెటిక్స్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గెలుపొందిన పాఠశాలకు ఛాంపియన్షిప్ ట్రోఫీలను అందజేశారు. బాలుల విభాగంలో మొదటి ఓవరాల్ ఛాంపియన్షిప్ మహాత్మ జ్యోతిబాపూలే మోర్తాడ్ జట్టు కైవసం చేసుకోగా, రెండో ఛాంపియన్షిప్ క్షత్రియ పాఠశాల పెర్కిట్ అందుకుంది, మూడవ ఛాంపియన్షిప్ సిద్ధార్థ పాఠశాల నందిపేట్ సాధించింది . అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి ఛాంపియన్షి కేజీబీవీ సిరికొండ సాధించగా, రెండవ ఛాంపియన్షిప్ విజయ హై స్కూల్ నిజామాబాద్ అందుకుంది, మూడవ చాంపియన్షిప్ విద్యా హై స్కూల్ డిచ్పల్లి కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ట్రస్మా చీఫ్ అడ్వైజర్ మామిడాల మోహన్, టీచర్స్ యూనియన్ బీసీ నాయకులు మురళీకృష్ణ, అసోసియేషన్ సభ్యులు మధు , వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్‌లు విరాళంగా అందజేసిన రోటరీ క్లబ్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం లోని తలమడ్లలోని ZPHS పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ మరియు సన్‌రైజ్ టీమ్ వారిచే రూ.1.50 లక్షల విలువైన 35 డ్యుయల్ డెస్క్‌లు జూలై 3న విరాళంగా అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానో పాధ్యాయులు దొమ్మాటి బిక్షపతి అభ్యర్థన మేరకు డాక్టర్ బాల్ కిషన్ ఈ సహాయాన్ని కల్పించారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు శ్రీ ప్రవీణ్, శ్రీనివాస్ ల సమన్వయంతో డెస్క్‌లు పంపిణీ అయ్యాయి. విద్యార్థుల చదువు మేలు కోసం ఇచ్చిన ఈ సహకారానికి పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు నోటీసులు జారీ

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని వీక్లీ మార్కెట్ లో అనుమతి లేకు ండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు మండల విద్యాధికారి నాగేశ్వరరావు గురువారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలకు అనుమతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. సదరు పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని, విద్యార్థులను పాఠశాలలో చేర్పించవద్దని తల్లిద ండ్రులకు సూచించారు. ప్రభుత్వ అనుమతి ఉన్న పాఠశాలల్లోనే అడ్మిషన్లు పొందాలన్నారు.

# మౌలిక వసతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

## - విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్

**సూర్య,బీర్కూర్**





మౌలిక వసతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు సంఘం నాయకులు బాలరాజ్ టిఎస్పి నాయకులు మావురం శ్రీకాంత్ ఎంఈఓ వెంకన్నకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ బీర్కూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని ఇష్టారీ తిన వ్యవహరిస్తూ నిబంధనలకు తుంగలో తొక్కి విద్యాసంస్థల కొనసాగిస్తు న్నారని , ఒక చోటునుండి ఇంకొక చోటుకు పాఠశాలలను మార్చుకుం టూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని తెలిపారు. కనీస వసతులు కల్పించకుండా వ్యవహరిస్తున్నారని ఆట స్థలాలు, మరుగు దొడ్లు లేకుండా వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని, వేల రూపాయ ల ఫీజులు వసూలు చేస్తూ అర్హత లేని టీచర్ల తో విద్యాబోధన కొనసాగిస్తు న్నారని, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేస్తున్నారని ఒక ప్రకట నలో తెలిపారు. అటువంటి విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తు న విద్యార్థుల తరపున పోరాటం చేస్తామని వారు తెలిపారు.

# తీగ పందిరి పంటలతో అధిక లాభాలు

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్

**సూర్య బోధన్ రూరల్**



తీగ పందిరి పంటలతో అధిక లాభాలు వస్తాయని బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ అన్నారు. గురువారం సాలుర మండలం హున్సా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ రైతులకు పంట సాగులో ప్రోత్సాహకాలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు,ప్రజా ప్రతినిధులు బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తీగ పందిర్ల నిర్మాణాల కొరకు ప్రత్యేక నిధులను మంజూరు చేసి చెక్కులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేత, ఆర్టికల్చర్ అధికారి వాహిద్, హున్సా గ్రామ వ్యవసాయ అధికారిని శ్రావణి బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్,వైస్ చైర్మన్ నడిపి వసంత్ రెడ్డి , డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి,పద్మారెడ్డి,ఖాజాపూర్ అశోక్,సొక్కం రవి,సమ్మి శంకర్,గ్రామ రైతులు,కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి

### – పోచారం

**సూర్య- బాన్సువాడ రూరల్**



అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని, వారిని అవస్థలకు గురి చేయవద్దని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని జులై రెండున సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకపోవడంతో గురువారం ఐసిడిఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్వాడి టీచర్లకు అవస్థల గురి చేయవద్దని, వారికి వేతనం తక్కువగా ఉన్నందున అదనపు ఖర్చుల భారం మోపకూడదని సిడిపిఓ సౌభాగ్యకు సూచించారు. బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ మండలాలలోని అంగన్వాడి కేంద్రాల లో మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. వంటశాలలు, తాగునీటి వసతి, పరిసరాల పరిశుభ్రత వెంటనే చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. ఐసిడిఎస్ రాష్ట్ర అధికారి శ్రీజనతో ఫోన్లో మాట్లాడి అంగన్వాడి కేంద్రాలకు వంట పాత్రలు సరఫరా చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్చార్జి సిడిపిఓ సౌభాగ్య, సూపర్వైజర్లు,బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ అంగన్వాడి టీచర్ మహాదేవి, బాలమణి, విజయ, నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**-కృతజ్ఞతలు తెలిపిన కార్యకర్తలు**

సమస్యలపై వెంటనే స్పందించి సమీక్ష చేసినందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది. ప్రాజెక్ట్ అధ్యక్షురాలు మహాదేవి, కార్యకర్తలు విజయ, బాలమణి, బీర్కూర్ సవితా, శివజ్యోతి నస్రుల్లాబాద్ గౌరీ, తయ్యాభాను తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**సూర్య- నవీపేట్**



రేషన్ కార్డుదారుల దరఖా స్తులను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో తహసిల్దార్ వెంకటరమణకు గురువారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన తాహసిల్దార్ రేషన్ కార్డుల చేర్పులు, మార్పుల కు సంబంధించి ఎలాంటి జాప్యం చేయరాదని జూనియర్ అసిస్టెంట్ కు ఆదేశించి రేషన్ కార్డు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ.. మండలంలో గల రేషన్ కార్డుదారుల సమస్యలు వంద లాదిగా పెండింగ్ లో ఉన్నాయనే విషయం డీఎస్ఓ ఆఫీస్ లో గుర్తించా మని. కొత్త రేషన్ కార్డుదారులు మరియు మా ర్పులు, చేర్పులు చేసుకున్న వారి దరఖాస్తులు వెంటనే పరిశీలించి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని తాహసిల్దార్ వెంకటరమణను కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన స్పందించారని అన్నారు. ఆలస్యమైన ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ ప్రక్రియ చేపట్టడం అభినందనీయమని, అధికారులు లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగాం మాజీ సర్పంచ్ సాయన్న, బాసర భూమారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ బాదుడు అరికట్టాలని వినతి

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రైవేట్ బడులలో పాఠ్యపుస్త కాలు, యూ ని ఫాంలు, బెల్టుల విక్రయల పేరుతో అధిక వసూళ్లకు పాల్ప డుతున్న ప్రైవేటు విద్యాసంస్థ లపై చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ అన్నారు. వాటిని అరికట్టి ప్రైవేట్ పాఠ శాలలపై చర్యలు తీసుకోవాలని గురువారం ఎంఈఓ అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలు ట్రెండింగ్ లైసెన్స్ లేకుండా, ఒరిజి నల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా బుక్స్, యూనిఫామ్, షూస్, బ్యాగ్స్ స్టేషనరీ సామాన్లను బయట సెంటర్లలో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

## పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

### - డి డబ్లూఓ ప్రమీల

**సూర్య రాజంపేట**



రాజంపేట: అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మెను ప్రకారం పౌష్టికా హారం అందించాలని డిడబ్ల్యు ఓ ప్రమీలా అన్నారు ఆహారం అందించడం విషయ ంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు మండలంలోని బస్వన్నపల్లి గ్రామంలో ఒకటవ నంబర్ అంగన్వాడి అప్ గ్రేడ్ సెంటర్ ఆమె గురువారం సందర్శించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గర్భిణులకు పౌష్టికాహారం గురించి రక్తహీనత గురించి చెప్పడం జరిగిందని ప్రీ స్కూల్ పిల్లలను అభి నయ గీతాలు చూపించడం జరిగిందన్నారు మెనూ ప్రకారం వంటలు చేసి పిల్లలకు పౌష్టికాహారం అందించాలనీ అంగన్వాడి అభివృద్ధి కోసం గ్రామస్తులు ముందుకు వచ్చి ఆటవస్తులు అంగన్వాడికి సంబంధించిన వస్తువులు దాతల రూపంలో విరాళాలు అందించి అంగన్వాడి అభివృద్ధి కోసం ముందుగా వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ రుషిష్మ అంగన్వాడి టీచర్లు ఆయాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష

**సూర్య రెంజల్**

వాహనాల తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామానికి చెందిన ఒకరికి డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీలో నిర్వహిస్తున్న సమయంలో పట్టుబడిన ఒకరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. సెకండ్ స్టేజ్ జడ్జ్ శేష తల్ప సాయి రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## చినుకు పడితే చిత్తడిగా మారుతున్న రోడ్డు
## పట్టించుకునేవారు కరువు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో వర్షం చినుకు పడితే గ్రామంలోని రోడ్డు బురదమయమై చిత్తడిగా మారుతోంది. పట్టించుకునేవారు కరువయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ ఊర చెరువు కట్ట నుండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు రోడ్డు పూర్తిగా గుంతలమాయమై ధ్వంసం అయింది.గ్రామ శివారులో నాగమడుగు ఎత్తిపోతల పథకం పనుల కోసం భారీ వాహనాల్లో సిమెంటు, కాంక్రీటు, స్టీలు, లతో పాటు ప్రాజెక్టు నిర్మాణ సామాగ్రిని తరలిస్తూ ఉండ డంతో గ్రామంలోని రోడ్డు గుంతల మయమై పూర్తిగా ధ్వంసం అయింది. ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు రోడ్డు పై బురద నీటిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రామంలోని పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం బురదమయమైన రోడ్డు పై నడుస్తూ బురద నీటిలో కాలుజారి పడి పోతున్నారు. త్రాగునీటి అవసరాల కోసం గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న మినరల్ వాటర్, సింగిల్ ఫేస్ మోటర్ నీళ్ల కోసం మహిళలు అధి కంగా ఈ రోడ్డుపై వస్తూపోతూ నీటి బిందెలతో పడిపోతున్నారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు. ఇప్ప టికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి గుంతల మాయమై ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డుపై గుంతలను పూడ్చి రోడ్డును బాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## మహిళా సంఘం పాలకవర్గ సభ్యులకు శిక్షణ

**సూర్య నాగిరెడ్డిపేట్**

గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులు సంఘ సమావేశాలను సక్రమంగా



నిర్వహిస్తూ తమ విధులు బాధ్యతలను నిర్వర్తించాలని కరీంనగర్ జిల్లా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు పుష్పలతలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు మొదటి రోజు మండలంలోని 16 గ్రామ సంఘాల చెందిన అధ్యక్షురాలు, కార్యదర్శులు, కోశాధికారులకు కరీంనగర్ జిల్లా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు సంగీత, పుష్పలత శిక్షణ ఇచ్చారు. రెండో రోజు మరో 16 గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తర్వాత ఐకెపి ఎపిఎం జగదీష్ తెలిపారు .ఈ శిక్షణలో గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామ సంఘం కార్యాలయ నిర్వహణ, సమావేశాల ప్రాముఖ్యత, కట్టుబాట్లు, పుస్తకాల నిర్వహణ, మొబైల్ యాప్లో డాటా ఎంట్రీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శాంత, కోశాధికారి మానెమ్మ, ఏపీఎం జగదీష్ కుమార్, అకౌంటెంట్ రాజు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### - ఎంపీడీవో గంగాధర్



**సూర్య నిజాంసాగర్**

రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారు లకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేసి త్వరగా పూర్తి చేయా లని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. గురువారం మండలంలోని వడ్డేపల్లి గ్రామపంచాయతీ కార్యాల యంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు..ఈ సమావేశంలో ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, బొజ్జ అంజయ్య, రాములు, కొత్త కాపు పుష్పల మోహన్ రెడ్డి, నిసార్ ఫాతిమా గౌస్, పొట్టోల్ల పోచయ్య, కారోబార్ విట్టల్ గౌడ్, లబ్ధిదారులతోపాటు గ్రామస్తులు ఎముల అంజయ్య, గోరెమియా, గంగాధర్, సాయిబాబు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

### -ఎంపీడీవో నరేష్ లింగంపేట్

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాల్లో వేగం పెంచాలని మండల అభివృద్ధి అధికారి నరేష్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు.గురువారం లింగంపేట్ మండలం లోని సజ్జన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచు కొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తొందరగా లబ్ధిదారుల పూర్తిచేయాల న్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించే విధంగా కార్యదర్శి లు వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి దివ్య రెడ్డి,ఉపాదిహామీ క్షేత్ర సహాయకుడు సతీష్,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,గ్రామస్తులు ఉన్నారు.